# శిలాక్షరాలు

– ఎస్. నూర్ అహ్మద్



మట్టి రోడ్డు దుమ్మురేగ్గొట్టుకుంటూ వచ్చి ఆగిన ప్రైవేటు బస్సు కనుచూపు మేరలో జనసంచారం కానరాని నిర్జనప్రదేశంలో నన్నొంటరిగా వదిలిపెట్టి వెళ్ళిపోయింది. ఎటుచూసినా వేరుశెనగ మొక్కలతో పచ్చదనాన్ని పులుముకున్న నల్లరేగడి భూములు, అక్కడక్కడా ఏపుగా ఎదిగిన కంపచెట్ల డొంకలు, బొమ్మజెముడు, నాగజెముడు పొదలు... కొంత దూరాన కన్పిస్తున్న గుట్టలు, వాటిని ఆనుకొని పెద్దగా పెరిగిన కొండ తప్ప ఆ పరిసర ప్రాంతాలలో మనుషులెవరూ నాకు కన్పించలేదు.

సమయం పది గంటలు దాటిపోతోందన్న విషయాన్ని గుర్తుచేస్తూ పదునెక్కుతున్న ఎండ వాతావరణాన్ని మెల్లగా వేడెక్కిస్తోంది.

నేను బస్సు దిగిన రోడ్డుకు అభిముఖంగా మరో కచ్చా రోడ్డు ఎదురుగా కన్పిస్తున్న కొండ, గుంటల వైపుకు దారితీస్తుండగా ఆ రోడ్డు మొదట్లో పాతిన మైలు రాయిపై చిత్రీకరించి వున్న బాణం గుర్తు 'కొండూరు 2 కి.మీ.' అని చూపిస్తోంది.

నా భుజానికి తగిలించుకున్న గుడ్డ సంచీ కిందికి జారిపోకుండా పైకి సర్దుకుంటూ, ముక్కు దూలంపై చెమటలు పట్టి కిందికి జారుతున్న చలువద్దాలు తీసి, కర్చీఫుతో తుడిచి మళ్ళీ కళ్ళకు తగిలించుకొని, చెదిరిపోయి చిందరవందరగా తయారైన క్రాపును దువ్వెనతో వెనక్కి దువ్వి దువ్వెన్ని జేబులో దోపుకుంటూ కొండూరు క్రాస్ రోడ్లోకి నడవటం మొదలుపెట్టాను.

అనుక్షణం వాహనాల రద్దీతో ప్రమాదకరంగా గజిబిజిగా వుండే పట్టణాల రోడ్ల మీద నడవడం నాకెంత చిరాకనిపిస్తుందో, నిశ్శబ్దంగా అంతకు మించి అమాయకంగా కన్పించే పల్లెటూరు రోడ్ల మీద నడవడం అంత ఆనం

దాన్ని కలిగిస్తుంది. అందుకే రెండు కిలోమీటర్ల దూరం నడవాలని తెలిసినా ఆ ఊరికి బైక్ మీద రాకుండా బస్సులోనే వచ్చాను. పది నిమిషాలు అలా ముందుకు నడిచాక అప్పటివరకూ దూరాన వున్న కొండ కాస్త దగ్గరై ఆ కొండ మీద ఏనాటివో, ఎవరికాలం నాటివో తెలియని కోట అవశేషాలు, పెద్ద పెద్ద రాతి దిమ్మెలతో కట్టిన కోట గోడలు, గుండ్రటి బురుజులు శిథిలమైన ఆ కోట ప్రాంతంలోనే పాడుబడిన ఆలయం, కోటలోకి వెళ్ళడానికి కింది నుండి పైదాకా చెక్కిన రాతి మెట్లు కన్పించాయి.

చిరిగిన చరిత్రపుటల్లా కన్పిస్తున్న ఆ రాచరికపు అవశేషాలు చూస్తుంటే నాకు పంచాయతీ ఎన్నికలలో కూలిపోయిన కుటుంబ సంస్థానాలు, మట్టిగొట్టుకుపోయిన గుత్తాధిపత్యాలు గుర్తుకొచ్చాయి.

వృత్తిరీత్యా పత్రికా విలేఖర్ని కావడం వల్ల సమాజంలోని అన్ని వర్గాలవారితోనూ నాకు సన్నిహిత సంబంధాలున్నాయి. ముఖ్యంగా అట్టడుగు వర్గాలుగా వున్న వారికే నా వృత్తి ఆసరా కావాల్సి వుండడం వల్ల కుల, మతాలకతీతంగా బీదా బిక్కీ నాకు తరచుగా తారసపడుతుంటారు. అలాంటి వారి బతుకుల్ని పరిశీలించిన తర్వాత, పుట్టిన కులాన్ని ప్రాతిపదికన అమలు చేసే రిజర్వేషన్ల విధానమంటేనే ఏవగింపు కలిగింది. అందుకే ఎక్కడైనా రిజర్వేషన్ల ప్రస్తావన వచ్చినప్పుడు కుల ప్రాతిపదికన కాకుండా, ఆర్థిక స్థాయి స్థోమతను బట్టి రిజర్వేషన్లు ఇవ్వాలని ఖచ్చితంగా చెప్పేస్తుంటాను. ఈ కారణంగానే నా మిత్రులు కొందరు నన్ను రిజర్వేషన్లకు వ్యతిరేకిగా ముద్రేశారు.

కానీ కులప్రాతిపదిక ఇచ్చే రిజర్వేషన్లను వ్యతిరేకించే నేను పంచాయతీ ఎన్నికలలో ఆ విధానానికే తలొగ్గాను. ఎందుకంటే నాకు తెలిసినంతలో ఎన్నో పంచాయతీలు అవి పుట్టిన నాటి నుండి ఒకే కుటుంబ పాలన కింద కట్టుబడి వున్నాయి. తాత తర్వాత తండ్రి, తండ్రి తర్వాత కొడుకు పంచాయతీలను ఏలుతూ గ్రామాధికార వ్యవస్థను తమ గుమ్మం ముందు కాపలా కుక్కలా కట్టేసుకున్న పంచాయతీలు ఎన్నో వున్నాయి. ఇదివరకు పంచాయతీల ఎన్నికలు జరిగినప్పుడు ప్రైవేటు జాగీర్లుగా మారిన కొన్ని పంచాయతీలలో పోటీ చేయడానికి కూడా ఇతరులెవరూ సాహసించలేదు. అలాంటి చోట్ల పోటీచేయడానికి సిద్ధమైన ఒకరిద్దర్ని నయానో, భయానో పోటీ నుండి తప్పించి, మళ్ళీ తలెత్తకుండా తొక్కివడేసారు...

అయితే మొన్న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల కారణంగా సొంత సంస్థానాలుగా తయారైన పంచాయతీలలో చాలాచోట్ల హరిజనులో, గిరిజనులో, వెనుకబడిన కులాలవారో తప్ప ఏళ్ళ తరబడిగా పెత్తనం చెలాయిస్తున్న పెద్దమనుషులు నామినేషన్లు వేయడానికి కూడా అవకాశం లేకుండా పోయింది. దీంతో సంస్థానాలు కాస్తా నేలమట్టమైపోగా తరతరాలుగా అణిచివేయబడిన వారి చేతుల్లోకీ, అణగారిపోయిన వారి ఇళ్ళ ముంగిళ్ళలోకి అధికారం నడిచొచ్చింది.

కుల సంస్థానాలు కూలిపోయిన కొన్ని పంచాయతీలలో కొత్తగా ఎన్నికైన సర్పంచులు కొంతమందిని ఇంటర్వ్యూలు చెయ్యమంటూ మా పత్రిక ఎడిటర్గారిచ్చిన ఆదేశాల మేరకు నేనిలా పల్లెల వెంట పడ్డాను.

***

ఆలోచనల్లో మునిగితేలుతూనే వేగంగా నడవానేమో అప్పుడే కొండూరు గ్రామం బాగా దగ్గిర పడింది. బహుశా కొండ పాదాన వుండటం వల్లనే కొండూరు అని పేరొచ్చిన ఆ గ్రామంలో పూరిగుడిసెలు, మట్టి మిద్దెలు వాటితోపాటు ఒకటి రెండు చిన్న మేడలు, కాలగతిని తట్టుకు నిలబడ్డ ఆలయాల గోపురాలు కూడా కన్పిస్తున్నాయి. ఆ పల్లె మొత్తం మీద రెండొందల దాకా గడపలు వుండవచ్చునని అంచనా వేశాను.

ఊరి మొదట్లోనే పురాతనమైన శివాలయం, నీళ్ళెండిపోయిన పెద్ద దిగుడు మెట్ల కోనేరు, ఆ కోనేరుకు నీడనిచ్చే పై కప్పులా విస్తరించిన పెద్ద రావి చెట్టు. దాని పక్కనే పాత పాఠశాల భవనం నాకు ఎదురొచ్చాయి.

ఆ పరిసరాలు దాటగానే నేరుగా ఊళ్ళోకి ప్రవేశించాను.

ఇళ్ళలో కూర్చొని తమ పనులు చేసుకుంటున్న ఆడవాళ్ళు లోపల్నుండే నన్ను ఆసక్తిగా చూడడం గమనించినా వారిని పలుకరించే సాహసం చేయలేక అలా ఊళ్ళోకి నడిచి నాకు ఎదురొచ్చిన వాళ్ళలో ఒక వ్యక్తిని నిలిపి అడిగాను

"సర్పంచ్ తిప్పన్న ఇల్లు ఎక్కడప్పా..." అని.

"ఎవరూ సర్పంచ్ తిప్పన్నా?" అలాంటి వాళ్ళెవరూ ఈ ఊళ్ళో లేరే అనే ధోరణితో దీర్ఘం తీస్తూ అర్థోక్తిలో ఆగిపోయాడతను.

పాత ప్రశ్ననే కాస్త మార్చి మళ్ళీ అడిగాను.

"అదే మొన్న పంచాయతీ ఎలక్షన్లో గెలిచాడే ఆ తిప్పన్న" అని.

"ఓ... అయప్పా అదిగో అక్కడ కనపడుతోందే పెద్దిల్లు. అదే..." అని చెబుతూ వంటపొలాల్ని ఆనుకొని వున్న ఒక కాంపౌండ్ ఇంటిని చూపించి, మరో ప్రశ్నకు అవకాశం ఇవ్వకుండా ముందుకు నడిచి వెళ్ళిపోయాడతను.

***

ఆ ఇంటిని చూస్తుంటే నిజంగా నాకు సంతోషమేసింది.

ముచ్చటగొల్పేలా రంగులు వేసిన ఆ పెద్దింటికి విశాలమైన ప్రహరీ వుంది. ఆ ఇంటి కాంపౌండులో ఒక పక్కగా నిలిపివున్న ట్రాక్టరు, దాని పక్కనే పెట్టి వున్న హీరోహోండా బైక్, స్కూటరూ, మరో మూలన కిందికి వాల్చి పెట్టిన టైరు బండి, నేల మీద ఆరేసిన పొద్దుతిరుగుడు విత్తనాలు ఆ ఇంటి ఆసాములకున్న ఐశ్వర్యానికి ప్రతీకల్లా కన్పించాయి.

నేను ఆ ఇంటి గేటు తీసుకొని లోనికి నడిచాను.

సరిగ్గా ఆ ఇంటి గుమ్మం ముందు, మెట్ల పక్కనే చెప్పులొదిలేచోట ఒక ముసిలాయన విస్తట్లో వేసిన నల్ల రాగి ముద్ద, కారం చెట్నీలను ఆబగా తింటున్నాడు. నా అడుగుల చప్పుడు విన్పించి యథావిధిగా తన తిండి కార్యక్రమాన్ని కొనసాగించాడు. ఆతనితో మాట్లాడినా లాభం లేదనుకుంటే నేరుగా నేనే ముందుకెళ్ళి ఆ ఇంటి కాలింగ్ బెల్లు నొక్కాను.

కొన్ని క్షణాల విరామం తర్వాత



## తెలుగు సంగీతంలో మలయ మారుతం

పి.లీలకు బొత్తిగా తెలుగు తెలియదు. ఆమె మలయాళీ. పాల్‌కాట్‌లో పుట్టింది. పాటంటే పడి చచ్చేది. తండ్రి ఆ విషయం గమనించి సంగీతం నేర్పించాడు. మద్రాసుకు తీసుకొచ్చాడు. కంకణం (1946) అనే తమిళ సినిమాలో ఆమె తొలిగా పాడినా మన దేశం (1948)తో ఆమె కంఠం ఆంధ్రులకు పరిచయమయ్యింది. హాయిగా, తేటగా, తీయగా వున్న ఆ గొంతు అందర్నీ ఆకర్షించింది. ఆమె పాటకు రెమ్యునరేషన్ మూడొందల నుంచి అయిదొందలకు ఆ తర్వాత వెయ్యి రూపాయిలకు చేరుకుంది. పి.లీల – యేమి గొంతు, యేమి పాట – ప్రతీదీ హిట్టే. కనుపాప కరవైనా బతుకెందుకో, రావోయి చందమామ, చల్లని రాజా ఓ చందమామ, జలకాలాటలలో... అబ్బో బోలెడు వున్నాయ్. మద్రాసుకు వచ్చాక ఈ మలయాళీ పిల్ల తెలుగు, తమిళం, కన్నడం నేర్చుకొని ఆ భాషల్లో కూడా అనేక పాటలు పాడింది.

వయస్సు మీద పడినా పి.లీల గొంతులో సమ్మోహనశక్తి పలుచబడలేదు. ఆమె కచేరీలకు యిప్పటికి అద్భుతమైన స్పందన. వొకే వేదిక మీద అటు క్లాసికల్‌ను యిటు సినీ సంగీతంను పాడి మెప్పించగల దిట్ట పి.లీల. సావిత్రి తీసిన 'చిన్నారి పాపల'కు ఆమె సంగీత దర్శకత్వం వహించారు. తమిళనాడు ప్రభుత్వం ఈమెకు కలైమామణి బిరుదు యిచ్చింది. యింకా యింకా పాడాలని, పాడుతూ వుండాలని కోరుకునే ఈమెకు ప్రస్తుతం 47 సంవత్సరాలు.

—జోస్యయా



## యిక బాటిళ్ళలో కొబ్బరి నీళ్లు

కొబ్బరి నీళ్ల జలకాలాడి... కోన సీమ కోకగట్టి ... అని వొక పాట వుంది. కొబ్బరి నీళ్ళతో జలకాలాడేంత 'దృశ్యము' మనకు లేక పోయినా యెండల్లో బయట తిరుగుతున్నప్పుడు 'డబ్బులకు' కాస్తంత తెగించి కొబ్బరి బోండాలు తాగేస్తుంటాం. వేసవి తాపానికి అంతకు మించిన ఉపశమనం వుండదు కదా. వేసవి వస్తే మద్దేశంలో కొబ్బరి బోండాలకు డిమాండ్ జాస్తి. మన రాష్ట్రం నుంచే యెక్కువగా ఇతర రాష్ట్రాలకు 'కొబ్బరి బండాలు' ఎగుమతి అవుతంటాయ్. అయితే డిమాండ్‌కు తగిన ట్రాన్స్‌పోర్టేషన్ సౌకర్యాలు లేక పోవడంతో కొబ్బరి నీళ్ళను బాటిళ్ళలో స్టోర్ చేసి 'మినరల్ వాటర్' లెక్కన అమ్మడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయ్.

కొబ్బరి నీళ్ళను నిల్వ చేసి సాఫ్ట్ డ్రింక్‌లా అమ్మడానికి తిరువనంతపురంలోని రీజనల్ రీసెర్చ్ లేబొరేటరీ విస్తృత ప్రయోగాలు చేసింది. అవి విజయవంతం అయ్యాయి. ఇంకొన్ని సాంకేతిక సమస్యలు అధిగమిస్తే వొచ్చే వేసవి నాటికి మనం బాటిళ్లలోని కొబ్బరి నీళ్ళు తాగొచ్చు.

అయితే అమలాపురం కొబ్బరి బోండాం రుచికీ, అలెప్పీ లోని కొబ్బరి బొండాం రుచికీ బోలెడు తేడా వుంటుంది. కాబట్టి కొబ్బరి మావెకు మల్లే కొబ్బరి నీళ్లకు కూడా బ్రాండ్లు పడే అవకాశం వుంది. కూల్ డ్రింక్స్‌లో కలిపినట్టు కాన్‌సెన్‌ట్రేట్‌లు లేకుండా కొబ్బరి నీళ్ళను సహజమైన రుచితో బాటిళ్ళో అందిస్తే అది ప్రకృతిపై విజయమేనని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

— నందం

తెల్లటి అడ్డపంచి, దాని మీద జుబ్బా లాంటి పొడువు చొక్కా, భుజం మీద ఆకుపచ్చ రంగు తువ్వాలు, వేసుకున్న నడివయసు వ్యక్తి ఒకాయన తలుపు తీసి నా వంక ప్రశ్నార్థకంగా చూసాడు.

"నేను విలేకరినండి... సర్పంచ్‌గారి కోసమొచ్చాను" అని చెప్పానేను.

నా మాటలు విని ప్రసన్నంగా మారిన ముఖాన చిరునవ్వు వులుముకుంటూ "నేనే సర్పంచ్‌ను... లోపలికి రండి" అని ఆహ్వానించాడతను.

లోనికి వెళ్ళి అతనితో పాటు కుర్చీల్లో కూర్చున్నాను.

ఇంటర్వ్యూ చేసినట్టు అసహజమైన ప్రశ్నలతో పట్టి పట్టి అడక్కుండా పిచ్చాపాటీగా ముచ్చటించు కొంటున్నట్టు ఇంటర్వ్యూ సాగించడం నా పద్ధతి. ఆ ధోరణితోనే అతనితో మాట్లాడడం మొదలు పెట్టాను.

అతను కూడా కొండూరు పంచాయతీలో ఏయే సమస్యలున్నాయో, వాటిని పరిష్కరించడానికి ఏం చేయాలో వివరంగా చెప్తున్నాడు. అతని మాటలు వింటూనే నాకు ముఖ్యమనిపించిన అంశాలను నా చేతిలో పట్టుకున్న పాకెట్ నోట్ బుక్‌లో రాసుకుంటున్నాను.

మా ఇద్దరి సంభాషణ అలా కొనసాగుతుండగానే ఇంట్లోంచి ఒకావిడ వచ్చి అక్కడున్న టీపాయ్‌పై టిఫెనూ, టీ పెట్టి వెళ్ళింది. మొహమాటపడుతూనే వాటిని స్వీకరించాను.

మరో ఐదు నిమిషాలలా గడిస్తే ననేను నా కార్యక్రమాన్ని ముగించి అక్కడి నుండి బయలుదేరి వెళ్ళిపోయేవాడినే... కానీ అనుకోకుండా కథ అప్పుడే మలుపు తిరిగింది. మేమిద్దరమూ అలా మాట్లాడుకుంటుండగానే ఎవరో గ్రామస్తుడు వచ్చి "ఏం రెడ్డీ... ఇవాళ టౌనుకు పోతానంటివే, పోలేదా?" అని తిప్పన్నను అడిగాడు. అతని మాటలేమీ అర్థంకాక నేనలా అయోమయంగా చూస్తుండగానే,

"ఇవ్వాళ మా వోడ్ని రేషన్ మార్కెట్టుకు పంపించాల్సి వచ్చిందప్పా. అందుకే టవునుకు వెళ్ళలేదు. రేపెళ్ళి నీ పని చూసుకొస్తాలే..." [illegible] తన బదులిచ్చాడు. ఆ మాటతో కొత్త వ్యక్తి అక్కడి నుండి నిష్క్రమించాడు.

కానీ బుర్రలో పెద్దదైపోయిన సందేహ నివృత్తి కోసం,

"అదేమిటీ, మిమ్మల్ని అతను రెడ్డీ! అని పిలుస్తున్నాడు. మీరు సర్పంచ్ తిప్పన్న కాదా" అని అనుమానంగా అడిగాను.

దానికి బదులుగా ఒక మాదిరి నవ్వు నవ్వుతూ...

"అవున్సార్, నా పేరు తిప్పన్న కాదు. వెంకటరెడ్డి..." అని బదులిచ్చాడు అప్పటి దాకా తిప్పన్న స్థానంలో వున్న వ్యక్తి.

అక్కడికీ నా సందేహం తీరక "అంటే మీరు సర్పంచ్ కాదా" అనడిగాను.

"కాదా... అంటే అవుననే చెప్పాలి. ఎందుకంటే పంతొమ్మిది వందల ఇరవై ఆరులో పుట్టిన ఈ పంచాయతీకి ముప్పై ఏళ్ళు మా తాత సర్పంచిగా వున్నాడు. ఆయన పోయాక ఇరవై ఏళ్ళు మా నాయిన సర్పంచ్‌గా వున్నాడు. ఆయన మూలన పడ్డాక పదిహైదేళ్ళ నుండి నిన్నటి దాకా ఈ ఊరికి నేనే సర్పంచ్‌గా వున్నాను. ఇప్పుడు కూడా మా ఇంటి పనోడు గెలిచిన ఈ పంచాయతీకి అసలు సర్పంచ్‌ని నేనే.." అని చెప్పారు వెంకటరెడ్డి.

తాపీగా అతను చెప్తున్న సమాధానానికి వచ్చింది ఇప్పుడు గెల్చిన సర్పంచ్‌తోనే గానీ, మాజీ 'సర్పంచ్‌తో కాదు' అన్నాను. 'మాజీ' అన్న మాటను వత్తి పలుకుతూ ఆ. మాటతో అప్పటివరకూ సంతోషంగా కన్పిస్తున్న వెంకటరెడ్డి మొఖంలో కోపం రాజుకుంది. అందుకే కాస్త ఆవేశం కలగలిసిన స్వరంతో "ఏది మాట్లాడినా, తెలిసినా వారితో మాట్లాడితే బాగుంటుంది. ఏమీ తెలియనోళ్ళతో మాట్లాడినా వుపయోగం వుండదు. మీరు చెప్తున్న తిప్పన్నతో ఏమడిగినా మళ్ళీ నన్నే అడగమంటాడు... నాకేం తెలియదంటాడు. అందుకే ఇంతసేపూ నేను మీతో మాట్లాడాను... " అని చెప్పాడు వెంకటరెడ్డి.

అతని మాటలు విన్పించుకోకుండా నేను కుర్చీలోంచి లేచి నిలబడి బయటికి వెళ్ళడానికి సిద్ధమయ్యాను. దాంతో అతనికి నా నిర్ణయం అర్థమై.

"సరే.. మీరు నాతో కాకుండామా ఇంటి పనోడు... అదే తిప్పన్నతోనే మాట్లాడాలనుకుంటే అలాగే మాట్లాడండి. మధ్య నాకేమిటి అభ్యంతరం. అదిగో వాడే సర్పంచ్" అంటూ అంతవరకూ గుమ్మం ముందు కూర్చొని తాను తిన్న ఎంగిలిస్తరాకు పారేసి ఆ ఇంటి ఆవరణం శుభ్రం చేయడానికి చీపురు అందివుచ్చుకుంటున్న ముసలి వ్యక్తిని చూపించాడతను.

అతని మాటలకూ, నేను చూస్తున్న దృశ్యానికీ బుర్ర తిరిగిపోతుండగా ఆ ఇంటి నుండి బయటికి అడుగుపెట్టాను. నా వెనుకనే వెంకటరెడ్డి విసురుగా తలుపు తీసుకున్న శబ్దం వినించింది.

***

ఆ ఇంటి కాంపౌండ్ ఊడ్పటానికి సిద్ధమౌతున్న ముసలి వ్యక్తిని సమీపించాను. ఆకుపచ్చ కలర్ డ్రాయరు, దాని మీద నలిగిపోయిన తెల్ల చొక్కా వేసుకున్న ఆ వృద్ధుని మొఖంలో మాసిపోయిన గెడ్డం, అతని దైన్య స్థితిని... ముఖంనిండా పిచ్చిగా పర్చుకున్న గీతలు జీవితంలో అతనికున్న అనుభవాన్ని శిథిలావస్థలో వునన్న కాలి చెప్పలు, నీళ్ళింకిపోయినట్లున్న గాజు కళ్ళు అతను తింటున్న ఎదురుదెబ్బలు, ఎదుర్కొంటున్న బాధలకు ప్రతీకల్లా కన్పిస్తున్నాయి.

తిప్పన్నను గుర్తించడంలో నేను పొరపాటు పడిన గతానుభవాన్ని దృష్టిలో వుంచుకొని "నువ్వేనా తిప్పన్న" అని అడిగానతడ్ని.

అతను అవునన్నట్లుగా తలాడించాడు. అక్కడికీ నా సందేహం తీరిక....

"మొన్న ఎలక్షన్లలో గెల్చింది కూడా నువ్వేనా?" అనడిగాను.

బదులుగా మళ్ళీ నిలువుగా తలాడించాడు.

అతని అనాసక్తి నాలో చిరాకు రగిలిస్తుండగా

"అసలు నీకు సర్పంచ్ పదవి అంటే ఏమిటో తెలుసా?" అని గట్టిగా అడిగాను. అప్పుడు మెల్లిగా నోరిప్పాడతను.

"అదేందో నాకు తెలీదు సా...(ర్). ఎలచ్చన్లప్పుడు మా రెడ్డి పిలిచి ఏవో కాయితాల మీద ఏలిముద్రలేయించి నిన్ను ఎలచ్చన్లలో నిలబెడుతున్నా అని సెప్పి, ఆ తర్వాత నా బదులు ఆయప్పే ఊరూరూ తిరిగి ఓట్లేయించి

నువ్వు గెలిచావ్‌రా అని చెప్పి నూర్రూపాయిలు ఇనాంగా ఇచ్చాడు నాకు. ఇంతకంటే మరేమీ తెల్దు..." అని చెప్పాడు తిప్పన్న.

"నీకేం తెలిసినా, తెలీకపోయినా ఈ ఊరికి నువ్వే సర్పంచువన్న విషయం తెల్సుకదా? మరి నువ్వీ రెడ్డింట్లో ఇలాంటి పనులు చేస్తూ అతను చెప్పినట్టు వినడం ఏమిటి?" అని రెట్టించాను.

అది విని విచిత్రంగా నవ్వాడు తిప్పన్న.

"సా...(ర్) మా ఊరి జనాలు నన్ను సూసి ఓట్లేయలేదు. నా కోటు వేయండప్పా అని ఎవర్నీ నేను అడుక్కోలేదు. అయినా నాకు ఓట్లేసారంటే. అది రెడ్డిని సూసి ఏసినవేగానీ నన్ను సూసి ఏసిండేవి కావు... అందుకే నేను రెడ్డి మాటే ఇంటాను. అయినా నాకు తెలీకడుగుతా సా... పొట్ట చించితే అచ్చరం ముక్కరానోడ్ని. పంచాయతీ ఆఫీస్లో కూకొని ఎవ్వారాలు సెయ్యాలన్నా ఏ కాయితంలో ఏం రాసుందో తెల్దు కాబట్టి ఉద్యోగస్తులు చెప్పిన మాట ఇనాల్సిందే... ఆళ్ళు కాకపోతే ఇంకొకళ్ళు చెప్పిన చోట ఏలిముద్రలేయాల్సిందే కదా... నా నెవరి మాటో ఇనక తప్పనప్పుడు నన్ను ఎలచ్చన్లలో నిలిపి, గెల్పించిన మా రెడ్డి మాట ఇంటంలో తప్పేముంది?" అని అమాయకంగానే అడిగాడు తిప్పన్న.

అతని మాటల్లోని నిజం సూటిగా నా మనసునే తాకింది. తిప్పన్న చెప్పినట్టు ప్రభుత్వం కులాన్ని మాత్రమే చూసి అక్షర జ్ఞానం లేనోళ్ళకు పదవులు కట్టబెడితే వాళ్ళు ఎవరో ఒకరి చేతుల్లో కీలుబొమ్మలు కాక తప్పదు.

అయినా అక్షరజ్ఞానం లేని అతని ముందు విద్యావంతుడైన నా ఆలోచనలు ఓడిపోయినట్టు అంగీకరించకుండా...

"అది సర్లేగానీ ఊరికంతా సర్పంచ్‌వి, ఈ మాజీ సర్పంచ్ ఇంట్లో పరక పట్టుకొని పాకీ పని చేస్తే అది ఈ ఊరికే అవమానమని నీకు తెలీదా" అని గట్టిగా అడిగాను.

"సా... (ర్) కూలి చేస్తే కుండ కాల, లేకపోతే కడుపు కాల అనే విషయం తెలిసిన వాడినే గానీ ఈ సర్పంచ్ గిరీలో ఏ సంపాద నుందో తెలీనోడ్ని... నేను సర్పంచ్‌నైపోయానని కూలినాలి చేసుకోకుండా ఇంటికెళ్ళి కూసుంటే నాకు, నా పెళ్ళాంబిడ్డలకు కూడెవరు పెడ్తారు... సర్పంచ్‌గా గెలిచానని గవర్నమెంటోడేమైనా నాకు బువ్వ పెడ్తాడా? జీతమిస్తాడా?... ఊరి మర్యాద కోసమని నేను రెడ్డింట్లో పని మానేస్తే ఊరోళ్ళు ఏమైనా మా ఇల్లు గడుపుతారా? అందుకే నాలు గచ్చరాల కుర్చీ కోసం నావోళ్ళందర్నీ పస్తులు పెట్టేంత గొప్పోడ్ని కాను సా...


ఒకేళ రెడ్డింట్లో నేను పని మానేస్తే ఎప్పుడో మా అయ్య కాలంలో సేసిన అప్పుల కింద మా ఇల్లు జమైపోతాది... దిక్కులేని పక్షుల్లా నన్ను నమ్ముకున్నోళ్ళంతా ఈధిన పడ్తారు. రెడ్డిని కాదని ఈ ఊళ్ళో బతికే ధైర్నం కట్టపడి పని చేసుకొనే సత్తువ నలుగురాడపిల్లల బరువు మోస్తున్న ఈ ముసలి పాణంలో లేదు సా... అందుకే నేను బతికున్నంతకాలం ఈ ఇంట్లో చాకిరీ సేసి బతుకుతాను. అది తప్పని మీలాంటోళ్ళంటే సర్పంచ్ అనే మాటను వొదులుకుంటాగానీ నా కింత కూడు పెడ్తున్న ఈ నౌకిరీని మాత్రం మానుకోను..." అని చెప్పి తిప్పన్న ముందుకు వెళ్ళిపోయి తన పనిలో నిమగ్నమయ్యాడు.

నేను మెల్లిగా ఆ ఊరు నుండి మళ్ళీ వెనక్కి నడవడం మొదలు పెట్టాను. తిప్పన్న చెప్పిన మాటలు నాలో ఆలోచనల్ని రేకెత్తించాయి.

ఈ దేశంలో నిరక్షరాస్యత, దానిని అంటిపెట్టుకొని వుండే దారిద్ర్యం ఉన్నంతకాలం బడుగువర్గాల వారి బతుకుల్ని బాగుచేయడానికి ఎన్ని పథకాలు రూపొందించినా, రిజర్వేషన్లు కల్పించినా ధన బలం, అధికార మదం వున్నవారు ఆ ప్రయత్నాలకు గండి కొడుతూనే వుంటారని తిప్పన్న జీవితం నిరూపించింది.

కుల ప్రాతిపదికన ఇచ్చే ప్రాధాన్యత సత్ఫలితాలు ఇవ్వవనే నా అభిప్రాయం నిజమనని నిరూపణయింది.

కొండూరు దాటిపోతూ మరోసారి కొండ మీదికి దృష్టి సారించాను. ఆ కొండమీది రాచరికపు అవశేషాలు ఇప్పుడు జరిగిన చరిత్ర పుటల్లా కాదు, చరిత్రలో ఎన్నటికీ చెక్కు చెదరని శిలాక్షరాల్లా కన్పిస్తున్నాయి. ●



# ఆడియో- వీడియో టేప్స్‌ను

# ఆషామాషి గా వాడకండి

* టేప్‌లను వాటికి కేటాయించిన బాక్సులలోనే వుంచండి.
* టేప్‌లను వేలితో తాకకండి.
* ఎండ తగిలేలా టేప్స్ వుంచవద్దు.
* టీవీల పక్కన టేప్స్ వుంచవద్దు. మాగ్నటిక్ ఫీల్డ్ ప్రభావం వల్ల అవి పాడవుతాయి.
* మంచి క్వాలిటీ గల టేప్స్‌నే కొనండి.
* ప్రతి టేప్‌ను ఆరువెలల కొకసారి అన్నా ప్లే చేయండి. దీనివల్ల టేప్‌ల బిగి సడలదు.
* పదే పదే ఫాస్ట్ ఫార్వార్డ్, రివర్స్ చేయకండి. వాటి జీవితకాలం తగ్గుతుంది.
* వీడియో రన్ అవుతుండగా స్క్రీన్‌మీద ఫాస్ట్ ఫార్వార్డ్ చేయవద్దు. టేప్ పాడయిపోతుంది.
* టేప్స్‌ని పడుకోబెట్టి వుంచవద్దు. నిలువుగా వుంచండి.
* వీడియో క్యాసెట్ విసిపిలో వుంచి ప్లే చేసినపుడు శబ్దం/బొమ్మ రాకుండా చుక్కలు కనిపిస్తే వెంటనే తీసేయండి. లేకుంటే విసిపి మటాష్.
* హెడ్ క్లీనింగ్ క్యాసెట్లను ఆరువెలలకొసారి మార్చండి.
* పదే పదే ఆదే క్యాసెట్‌మీద రికార్డ్ చేయకండి. రికార్డింగ్ ఎక్విప్‌మెంట్ పాడయ్యే ప్రమాదం వుంది.
* వీడియో టేప్స్‌ని వీలయితే ఆ సైజు చెక్క బాక్స్‌లలో వుంచండి. వాతావరణ అయస్కాంత, విద్యుత్‌క్షేత్ర ప్రభావాల వలన పాడవదు.